రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

బుధవారం | 18-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 618 పేజీలు: 2 వెల: రూ.7

## నేడు ఉగాది

**✳ కిటకిటలాడిన మార్కెట్ ✳ ధగధగ మెరిసిన బంగారు, దుస్తుల షాపులు ✳ ఆకాశాన్నంటిన మామిడి, కొబ్బరి, అరటి, తదితర పండ్ల ధరలు**

**కందుకూరు, మార్చి 18 (జాతీయ వార్త):** ఉగాది పండగ అంటేనే తెలుగు వారి పండగ.. కొత్త ఆరంభాలను సూచించే పండగ.. కొత్త నూతన సంవత్సరంగా కూడా చెబుతారు. ఈ నూతన సంవత్సరం ప్రారంభం శ్రేయస్సుతోపాటు ఆనందంతో ముందుకు సాగాలని.. అందరూ కుటుంబ సభ్యులతో ఉగాది పండుగను చేసుకుంటారు. మామిడి ఆకులతో ఇల్లన్నీ తోరణాలు అల్లి.. ఇష్ట దైవాన్ని కొలుస్తారు. కొత్త దుస్తులు ధరిస్తారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఇంటిల్లిపాది స్వీకరిస్తారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తారు. ఉగాది రోజున కొత్త వస్తువులు కొనడం ఆనవాయితీ. కొందరు బంగారం, మరికొందరు దుస్తులు, ఇలా ఎవరికి వారు తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకుంటారు. మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. మామిడి కాయలు, వేపపువ్వు, మామిడి ఆకులు, ఇతర సామగ్రిని కొనుగోలు చేసే వారితో రద్దీగా మారింది. ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు.






# మీ సేవకు.. సలాం

**✳ ఇందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ✳ మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ సలాం సమకూర్చిన రంజాన్ తోఫా**
**✳ 150 మంది పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**✳ సలాం సేవను కొనియాడిన ఎమ్మెల్యే**













**కందుకూరు, మార్చి 18 (జాతీయ వార్త):** రంజాన్ పండుగ సందర్భంగా కందుకూరు పట్టణంలోని 150 మంది పేద ముస్లింలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం రంజాన్ తోఫా అందించారు. మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ సలాం సొంత ఖర్చుతో ఈ సరుకులు సమకూర్చారు. రంజాన్ తోఫా పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. డబ్బు ఎంతోమంది దగ్గర ఉన్నప్పటికీ... సేవ చేయాలన్న ఆలోచన, దానగుణం కొద్దిమందిలో మాత్రమే ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ రంజాన్ పండుగ ఘనంగా జరుపుకోవాలన్న మంచి ఆలోచనతో, పేదలకు తోఫా అందిస్తున్న సలాంను అల్లాహ్ చల్లగా చూస్తాడన్నారు. సలాం చేస్తున్న సేవను కొనియాడారు. ముస్లింలందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరు పట్టణంలోని పేదలకు త్వరలో ఇళ్లస్థలాలు అందిస్తామని, పేద ముస్లిం కుటుంబాలకు అందులో మొదటిప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముస్లిం కుటుంబాలలో చాలామందికి సొంతగా ఇళ్లులేవని, కనీసం స్థలాలు లేని వారు చాలామంది ఉన్నారన్నారు. అలాంటి వారందరికీ త్వరలో తప్పక సహాయం అందుతుందని చెప్పారు. పట్టణంలో షాదీ ఖానా భవనాన్ని తప్పకుండా నిర్మిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇమామ్, మౌజంలకు ముఖ్యమంత్రి చంద్రబాబు 90 కోట్లు విడుదల చేశారని, తాజాగా మరో 45 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. ముస్లింల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. కార్యక్రమంలో మత పెద్దలు రియాజ్ మౌలానా, ఫైరోజ్ మౌలానా, ముజీబ్ మౌలానా, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు జియావుద్దీన్, ఫిరోజ్, ఖలీల్, బాషా, వలీ, వడ్డేళ్ల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
ప్రకాశం

# దివ్యాంగుల శక్తితో ఆర్థిక భరోసా

**✻ కందుకూరులో దివ్యాంగుల శక్తి ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ✻ దివ్యాంగులతో కలిసి భోజనం, బస్సు ప్రయాణం**









**కందుకూరు, మార్చి18 (జాతీయ వార్త):** దివ్యాంగుల శక్తి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. దివ్యాంగుల శక్తి పేరుతో, వారికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కందుకూరులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు బుధవారం ఉదయం లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 11 లక్షల మందికి పైగా దివ్యాంగులకు, ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌకర్యం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వైకల్యాన్ని బట్టి పింఛన్ మొత్తాన్ని పెంచిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తాత్కాలిక వైకల్యం ఉన్నవారికి 6వేలు, శాశ్వత వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు వంతుల పింఛన్ ఇస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు.

మొదటినుంచి దివ్యాంగుల పట్ల ముఖ్య మంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో ప్రేమాభిమానాలు చూపుతూనే ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే వారికి ఉచితంగా ట్రై సైకిళ్లు, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సాహకాలను తమ ప్రభుత్వం అందిస్తోందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులకు త్వరలో ఇళ్ల పట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే నాగేశ్వర రావు హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల మనసులు గెలుచుకున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగంగా ఉందని, రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్టీసీ బస్సు ప్రయాణమే సురక్షితమని, ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఎమ్మెల్యే కోరారు. నియోజవర్గంలో ఇప్పటివరకు 10కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు పేదలకు అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులు, కంట్రోలర్ ఇన్స్పెక్టర్ ప్రసాదు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పార్టీ నేతలు రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీను, పసుపులేటి రమణయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, కోట కిషోర్, యర్రా మునలయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు మహేష్, శివ, సుబ్బారావు, రాజు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**✻ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు, మార్చి 18 (జాతీయ వార్త):** పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు కలిసిన ఉగాది పచ్చడిలా జీవితంలో కష్టసుఖాలు కలిసే ఉంటాయన్న అర్థాన్ని సూచిస్తుందని, జీవితం మనకు అందించే ప్రతి అనుభవాన్ని ఆనందంగా స్వీకరించాలని ఎమ్మెల్యే అన్నారు. ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ... అందరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకువస్తుందని తెలిపారు. ఈ శుభసందర్భంలో ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్య సంపదలను అందించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సంతోషంతో పండుగ జరుపుకోవాలని కోరారు.

## పది పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు



**ఉలవపాడు, మార్చి18, (జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలో పదో తరగతి పరీక్షల కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. ప్రస్తుతం పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉందన్నారు. బుధవారం ఉలవపాడు మండలం రామాయపట్నం గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్లో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, స్మార్ట్ వాచ్లు వంటి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా ఫ్లయింగ్ స్క్వాడ్‌తో కలిసి ఎస్సై సుబ్బారావు తనిఖీ చేశారు.

## విద్యుద్దీపాలతో ధగధగమెరుస్తున్న మసీదులు



**లింగసముద్రం, మార్చి18 (జాతీయ వార్త):** రంజాన్ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ఉన్న మసీదులు విద్యుద్దీపాలతో ధగధగ మెరుస్తున్నారు. లింగసముద్రం, పెదపవని, చినపవని, ఆర్ఆర్ పాలెం, మొగిలిచెర్ల తదితర గ్రామాలలో ఉన్న మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. నిత్యం ఇఫ్తార్ విందుతో కళకళలాడుతున్నాయి.

## అబ్దుల్ అజీజ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు, మార్చి 18 (జాతీయ వార్త):** నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైనారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం నెల్లూరులోని అబ్దుల్ అజీజ్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, 7వ వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా తదితరులు ఉన్నారు.



# సత్యనారాయణరెడ్డి అరెస్టు అక్రమం

**✻ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్**



**కందుకూరు, మార్చి 18 (జాతీయ వార్త):** కేంద్ర సహకార బ్యాంక్ మాజీ అధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించారని, ఇది దుర్మార్గమైన చర్య అని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మట్టి దందాలను జిల్లాలో ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. కూటమి నాయకుల అవినీతి, అక్రమాలను, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు పాలనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు, తప్పుడు సెక్షన్లు ఎలా పెట్టాలో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో పైనుండే డైరెక్షన్ ఇస్తున్నారని విమర్శించారు. టిడిపి నేతలు, కూటమి నాయకులు చేస్తున్న ఆకృత్యాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. బాధ్యత కలిగిన ఎంపీ స్థానంలో ఉండి మార్గదర్శిగా ఉండవలసిన మహేష్ యాదవ్ డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే ఎటువంటి చర్యలు తీసుకోకుండా షోకాజ్ నోటీసులు ఇచ్చి, సస్పెండ్ చేస్తున్నట్టు చేతులు దులిపేసుకుంటున్నారన్నారు. సత్యనారాయణ రెడ్డి మీద జరిగిన దాడి, ఆయన మీద నమోదు చేసిన అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయనపై బనాయించిన కేసులను కూడా బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

### ఉగాది శుభాకాంక్షలు

పరాభవ నామ సంవత్సరాదిగా ఈ ఉగాది అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని షడ్రుచులైన తీపి చేదు వగరు పులుపు కారం లాంటి రుచులతో జీవితం ఉండాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ ఉగాది అందరికీ సంతోషం పంచిపెట్టాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# వంట గ్యాస్ సిలెండర్ల కోసం పాట్లు

**✻ బ్లాక్ మార్కెట్లోకి డొమెస్టిక్ సిలిండర్లు ✻ ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు**

**ఉలవపాడు, మార్చి18, (జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలో వంట గ్యాస్ కష్టాలు ఎక్కువ అవుతున్నాయి. డొమెస్టిక్ సిలెండర్లను సైతం గ్యాస్ ఏజెన్సీలు సకాలంలో రీఫిల్లింగ్ చేపట్టకపోతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కమర్షియల్ సిలెండర్ల రీఫిల్లింగ్ లేకపోవడం వల్ల వాణిజ్య అవసరాలకు, హోటల్, టీ, ఇతర దుకాణాల్లో డొమెస్టిక్ సిలెండర్లను ఉపయోగిస్తున్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులో ఇప్పటికే అత్యధిక సంఖ్యలో హోటళ్ళు, చిన్న టీ దుకాణాలు, గ్యాస్ వినియోగించి నడిచే ఇతర వ్యాపారాలు స్తంభించిపోయాయి. గ్యాస్ ఏజెన్సీలు వాణిజ్య అవసరాలకు సైతం డొమెస్టిక్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్లో విక్రయించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం వాణిజ్య అవసరాల కోసం కొన్ని గ్యాస్ ఏజెన్సీలు ఒకొక్క సిలెండర్ రీ-ఫిల్లింగ్ కోసం హోటల్ యాజమానుల నుండి రూ.2,000 వరకూ వసూలు చేస్తున్నాయి. ఓ వైపు అధికారులు ఎక్కడ గ్యాస్ కొరత లేదని డొమెస్టిక్ సిలెండర్లు రీఫిల్లింగ్ చేయడానికి రెండు రోజుల సమయం మాత్రమే పడుతుందని పేర్కొంటున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి. వినియోగదారులు గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ చేస్తే ఆ ఫోన్లు పని చేయని పరిస్థితి నెలకొంది. మరోవైపు ఏజెన్సీల వద్ద గ్యాస్ స్టాక్ ఎప్పుడు వుంటుందో ఎప్పుడు అయిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గ్యాస్ రీఫిల్లింగ్ కోసం బుకింగ్ చేసి పది రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు గ్యాస్ రీఫిల్లింగ్ చేయని పరిస్థితి మండలంలో నెలకొంది. కొంతమంది గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో లింకులు పెట్టుకుని బ్లాక్ మార్కెట్లో డొమెస్టిక్ సిలెండర్లను రీఫిల్లింగ్ చేసుకుని వ్యాపారం చేసుకుంటుంటే మరికొంతమంది వినియోగదారులు బుక్ చేసిన రీ ఫిల్లింగ్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసి వ్యాపారం నిర్వహించుకుంటున్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546